## మూడు గంటల కరెంట్ సరిపోదు..



హనుమకొండ చౌరస్తా : కాంగ్రెస్ ఇస్తానన్న మూడు గంటల కరెంట్ వ్యవసాయానికి అసలు సరిపోదు. రైతులు 10 హెచ్‌పీ మోటార్లు కొనాలంటే లక్ష రూపాయలకుపైగా ఖర్చవుతుంది. మళ్లీ అప్పుల పాలు కావాల్సి వస్తుంది. ఒకప్పుడు కాంగ్రెస్ పాలనలో కరెంట్ కోసం ఎన్నో కష్టాలు పడ్డాం. ఇప్పుడు సీఎం కేసీఆర్ రైతుల కోసం చాలా 24 గంటల కరెంటు ఇస్తున్నారు. రైతులంతా సంతోషంగా వ్యవసాయం చేస్తున్నారు. అయితే, ఇప్పుడు ఓట్ల కోసం కాంగ్రెస్ పార్టీ మళ్లీ అధికారంలోకి రావాలని డ్రామాలాడుతోంది. రైతులు ఎవ్వరూ కాంగ్రెస్ నాయకుల మాటలు నమ్మరు. రైతు బంధు, రైతు బీమా ఇస్తున్న సీఎం కేసీఆర్‌కే రైతులు అండగా ఉంటారు.

**- వంగపెల్లి హరీశ్, హనుమకొండ**

## ధరణిని తొలగిస్తే మళ్లీ తిప్పలే..



కాజీపేట : సీఎం కేసీఆర్ ప్రజల కష్టాలు తెలిసినోడు కాబట్టే రైతుల బాధలు చూసి ధరణి పోర్టల్‌ను ఏర్పాటు చేసిండు. కేవలం పావుగంటలోనే భూమి రిజిస్ట్రేషన్ మార్పిడి జరిగి, పాస్ పుస్తకం రావడంతో రైతులకు మేలు జరుగుతోంది. కాంగ్రెస్ పార్టీ వాళ్లు వచ్చి ధరణి పోర్టల్ తీసివేస్తామంటున్నారు. అదే జరిగితే మళ్లీ భూమి రిజిస్ట్రేషన్లలో అవకతవకలు జరుగుతాయి. రైతులకు తిప్పపు తప్పవు. రిజిస్ట్రేషన్ పట్టా కోసం అధికారుల చుట్టూ చెప్పులు అరిగేలా తిరగాల్సి వస్తుంది. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు తప్పకుండా బుద్ధి చెబుతాం. సీఎం కేసీఆర్ పాలనలోనే అన్ని విధాల ఇబ్బందులు తగ్గాయి. ధరణి పోర్టల్‌ను కాపాడుకోవడానికి బీఆర్‌ఎస్ పార్టీనే గెలిపిస్తాం.

**- మహ్మద్ రజాక్, రైతు, బోడగుట్ట**





పార్టీలో చేరిన వారిని ఆహ్వానిస్తున్న దాస్యం వినయ్ భాస్కర్

### బీఆర్‌ఎస్‌లో పలువురి చేరిక

హనుమకొండ, నవంబర్ 22 : వరంగల్ పశ్చిమ నియోజక వర్గంలో బీజేపీ, కాంగ్రెస్ పార్టీల నుంచి బీఆర్‌ఎస్ పార్టీలో చేరికలు కొనసాగుతున్నాయి. బాలసముద్రంలోని పార్టీ కార్యాలయంలో 4వ డివిజన్ బీజేపీ దళిత మోర్చా నాయకులు రాపాక వేణు, కాంగ్రెస్ నాయకులు రాపాక శ్రీనివాస్, దాట్ల హోచ్‌మెన్ బుధవారం బీఆర్‌ఎస్‌లో చేరారు. వారికి దాస్యం వినయ్ భాస్కర్ కండువా కప్పి ఆహ్వానించారు. కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానన్నారు. 4వ డివిజన్ కార్పొరేటర్ బొంగు అశోక్ యాదవ్, డివిజన్ అధ్యక్షుడు కంజర్ల మనోజ్ కుమార్, సీనియర్ నాయకులు బోడ దశరథ్ పాల్గొన్నారు. అలాగే, పెద్దమ్మగడ్డకు చెందిన గుడిసెవాసులు సంఘం అధ్యక్షుడు కారు ఉపేందర్, ఉపాధ్యక్షుడు మంద మల్లేశం, రామంచ సారంగపాణి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బీఆర్‌ఎస్‌లో చేరారు. వారిలో బూర మంజుల, మాచర్ల విమల, పుప్యాల స్వరూప, ఎండీ షకీరా, భాగ్య, అరుణ, లత, రాధిక, శోభ, రజిత ఉన్నారు.

#### పెద్దమ్మగడ్డలో బీజేపీ ఖాళీ!

హనుమకొండ సిటీ : పెద్దమ్మగడ్డలో బీజేపీ పూర్తిగా కనుమరుగైంది. ఆ పార్టీ శ్రేణులు బీఆర్‌ఎస్‌కు క్యూ కడుతున్నారు. 4వ డివిజన్‌లో మొత్తం 10 బూత్‌లు ఉండగా పెద్దమ్మగడ్డలో 72,73,75 బూత్‌లు ఉన్నాయి. ఈ మూడు బూత్‌ల్లో ఒక్క బీజేపీ కార్యకర్త లేకుండా ఒక్కొక్కరుగా బీఆర్‌ఎస్‌లో చేరారు. బుధవారం రాపాక వేణు చేరికతో పెద్దమ్మగడ్డలో బీజేపీ పూర్తిగా ఖాళీ అయినట్లు సమాచారం. పోలింగ్ బూత్‌ల్లో బీజేపీ తరుపున ఏజెంట్లను పెట్టుకునేందుకు కూడా వ్యక్తులు కరువైనట్లు కొత్తగా బీఆర్‌ఎస్‌లోకి చేరిన వ్యక్తులు పేర్కొనడం విశేషం.

### 'పద్మశాలీలకు అండగా ఉంటా'

హనుమకొండ, నవంబర్ 22 : పద్మశాలీలకు అన్ని విధాలుగా అండగా ఉంటానని దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. హంటర్‌రోడ్డులోని విష్ణుప్రియ గార్డెన్‌లో ప్రొఫెసర్ గడ్డం భాస్కర్ అధ్యక్షతన జరిగిన పద్మశాలీల ఆత్మీయ సమ్మేళనానికి చీఫ్ విప్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. 30 ఏండ్లుగా పద్మశాలీలందరూ తనకు అండగా నిలుస్తున్నారన్నారు. వచ్చే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పశ్చిమ, తూర్పు నియోజక వర్గాల సమన్వయకర్త ఈగ మల్లేశం, కాంట్రాక్టర్ వేములు సత్యమూర్తి, మేయర్ గుండు సుధారాణి, జడ్పీ మాజీ చైర్మన్ సాంబారి సమ్మారావు, 60వ డివిజన్ కార్పొరేటర్ దాస్యం అభినవ్ భాస్కర్, పద్మశాలి నాయకులు పాల్గొన్నారు.

### 'మున్నూరుకాపులంతా ఐక్యంగా గెలిపించాలి'

హనుమకొండ చౌరస్తా, నవంబర్ 22 : మున్నూరు కాపులంతా ఐకమత్యంతో ఉండి తనను ఎన్నికల్లో గెలిపించాలని పశ్చిమ బీఆర్‌ఎస్ అభ్యర్థి దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. 10వ డివిజన్‌లోని శ్రీమాతా గార్డెన్‌లో మున్నూరు కాపు మహిళల ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ఈ సందర్భంగా మహిళలందరూ కారు గుర్తుకే ఓటు వేస్తామని ప్రతిజ్ఞ చేశారు. వినయ్‌భాస్కర్‌ను గెలిపించుకుకుంటామన్నారు. మున్నూరుకాపు యువజన నాయకులు పల్లం రమేశ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో నియోజకవర్గ కోఆర్డినేటర్ కనుకుంట్ల రవికుమార్, మందాటి మనోజ్ కుమార్, 11వ డివిజన్ అధ్యక్షుడు మాడిశెట్టి రాకేశ్ పాల్గొన్నారు.

### వినయ్‌భాస్కర్‌కు బీసీ సంఘం మద్దతు

మడికొండ, నవంబర్ 22 : దాస్యం వినయ్‌భాస్కర్‌కు తెలంగాణ బీసీ బహుజన సంక్షేమ సంఘం మద్దతు తెలిపింది. ఈ మేరకు కాజీపేట మీడియా పాయింట్‌లో బుధవారం జాతీయ ప్రధాన కార్యదర్శి కోలా జనార్దన్ గౌడ్ ప్రకటించారు. ఉద్యమ నాయకులు వినయ్‌భాస్కర్‌ను గెలిపించుకోవాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు ప్రతాపగిరి విజయకుమార్, బర్కం రామ్మోహన్, ఎలకుంటి రాజనంద, శ్రీనివాసాచారి, వెంకటరాజం శంకరమూర్తి పాల్గొన్నారు.

# అభిమానులకు అండగా ఉంటా

- కార్యకర్తలే నా బలం..
  నా బలగం..
- చీఫ్‌విప్ వినయ్‌భాస్కర్
- ఘనంగా జన్మదిన వేడుకలు

హనుమకొండ, నవంబర్ 22 : పశ్చిమ నియోజకవర్గం బీఆర్‌ఎస్ అభ్యర్థి, చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్ జన్మదిన వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. బాలసముద్రంలోని పార్టీ కార్యాలయానికి అధిక సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు చేరుకొని ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా యువ నాయకుడు రంజిత్‌రెడ్డి ఆధ్వర్యంలో 2 వేల మంది యువకులతో ఏకశిలా పార్కును పార్టీ కార్యాలయం వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం పార్టీ కార్యాలయంలో అమరవీరుల సాక్షిగా దాస్యం వినయ్ భాస్కర్‌కు ఓటు వేసి గెలిపిస్తామని ప్రమాణం చేశారు. పటాకులు పేల్చి, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ అభిమానులకు నిత్యం అండగా ఉంటానన్నారు. కార్యకర్తలే తన బలం.. బలగం అని అన్నారు. గడపగడపకూ తిరిగి బీఆర్‌ఎస్ గెలుపు కోసం కృషిచేయాలని కోరారు. అనంతరం 200 మంది వివిధ పార్టీలకు చెందిన కార్యకర్తలు బీఆర్‌ఎస్‌లో చేరగా వారిని చీఫ్‌విప్ ఆహ్వానించారు. కాగా, బీఆర్‌ఎస్వీ అధ్యక్షుడు బైరపాక ప్రశాంత్ వినూత్న రీతిలో దాస్యం చిత్రపటాన్ని ఇసుకతో గీయించి తన అభిమానం చాటుకున్నారు. కార్యక్రమంలో పరశురాములు, మెట్టు సంతోష్, పస్తం అనిల్, కల్యాణ్, విక్రమ్, సృజన, వాసు, వివేక్, శ్రీకాంత్ పాల్గొన్నారు.



హనుమకొండ : జన్మదినం సందర్భంగా అభిమానులను ఉద్దేశించి మాట్లాడుతున్న దాస్యం వినయ్‌భాస్కర్



గిర్మాజీపేట : 29వ డివిజన్‌లో కేక్ కట్ చేస్తున్న మేయర్ గుండు సుధారాణి

**29వ డివిజన్‌లో..**

గిర్మాజీపేట : దాస్యం వినయ్‌భాస్కర్ పుట్టినరోజు సందర్భంగా 29వ డివిజన్‌లో మేయర్ సుధారాణి క్యాంపు కార్యాలయంలో డివిజన్ బీఆర్‌ఎస్ నాయకుల సమక్షంలో ఆమె కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ వినయ్‌భాస్కర్ గెలుపునకు ప్రతి ఒక్కరూ సైనికుడిలా పనిచేయాలని కోరారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు కొడకండ్ల సదాంత్, సీనియర్ నాయకులు శ్రీరాముల సురేశ్, రాచర్ల రాము, గట్టు చందుగౌడ్, ఎండీ షఫీ, కొప్పుల సతీశ్, వాడికల నాగరాజు, తాళ్లపల్లి రమేశ్‌గౌడ్, నక్క జ్యోతి పాల్గొన్నారు. అనంతరం బీఆర్‌ఎస్ శ్రేణులు ఇంటింటా ప్రచారం చేశారు.



హనుమకొండ చౌరస్తా : అతిథి ఆశ్రమంలో దుప్పట్లు పంపిణీ చేస్తున్న దాస్యం రేవతి, నాయకులు

**అతిథి ఆశ్రమంలో..**

హనుమకొండ చౌరస్తా : రెడ్డికాలనీలోని అతిథి మానసిక వికలాంగుల గృహంలో పిల్లలతో కలిసి దాస్యం రేవతీ, కొత్తూరు జేఏసీ కన్వీనర్ తాడిశెట్టి క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో వినయ్ భాస్కర్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పిల్లలకు బిస్కెట్లు పండ్లు, దుప్పట్ల పంపిణీ చేశారు. అనంతరం తాడిశెట్టి క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో కొత్తూరు జెండా దగ్గర, తెలంగాణ తల్లి విగ్రహం వద్ద వేడుకలు నిర్వహించారు. కాగా, 8వ డివిజన్‌లో దాస్యం రేవతి ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు.

**కాజీపేటలో..**

కాజీపేట : బాపూజీనగర్‌లో 47వ డివిజన్ కన్వీనర్, పార్టీ ప్రధాన కార్యదర్శి గబ్బెట శ్రీనివాస్ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థలు చేశారు. 61వ ప్రశాంత్ నగర్‌లో డివిజన్ అధ్యక్షుడు కోటి లింగం ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. పార్టీ సీనియర్ నాయకుడు నార్లగిరి రమేశ్, కార్పొరేటర్ ఎలకంటి రాములు పాల్గొన్నారు. అలాగే, కాజీపేటకు చెందిన పార్టీ సీనియర్ నాయకుడు మర్యాల కృష్ణ ఆధ్వర్యంలో పలువురు నాయకులు చీఫ్‌విప్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

**పలువురి శుభాకాంక్షలు**

న్యూశాయంపేట : గ్రేటర్ 31వ డివిజన్ కార్పొరేటర్ మామిండ్ల రాజు, మాజీ కార్పొరేటర్ మాడిశెట్టి శివశంకర్ ఆధ్వర్యంలో పలువురు నాయకులు చీఫ్ విప్‌ను కలిసి పుష్పగుచ్ఛం అందజేసి, పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అలాగే, మున్నూరుకాపు నాయకులు కటకం పెంటయ్య, పెరికారి శ్రీధర్ కూడా కలిసి మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## దాస్యం వినయ్‌భాస్కర్‌ను గెలిపించాలి

నయీంనగర్/కాజీపేట, నవంబర్ 22 : కారు గుర్తుకు ఓటు వేసి దాస్యం వినయ్‌భాస్కర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని రైతు రుణ విముక్తి కమిషన్ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు అన్నారు. గ్రేటర్ 52వ డివిజన్‌లో ఆయన ఇంటింటా ప్రచారం నిర్వహించారు. సుగుణాకర్‌రెడ్డి, అశోక్, ఉమా, సరస్వతి పాల్గొన్నారు. అలాగే, 60వ డివిజన్‌లో కుడా చైర్మన్ సుందర్‌రాజ్ యాదవ్ ప్రచారం చేశారు. అలాగే, కాజీపేట రైల్వే డీజిల్ లోకోషెడ్ ఎదుట 47వ డివిజన్ కార్పొరేటర్ సంకు నర్సింగరావు అధ్యక్షతన కుడా మాజీ చైర్మన్ మర్రియాదవరెడ్డి ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్ శ్రేణులు ప్రచారం నిర్వహించారు. కార్యక్రమాల్లో బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

**బీఆర్‌ఎస్ శ్రేణుల ప్రచారం**



నయీంనగర్ : 52వ డివిజన్‌లో ప్రచారం చేస్తున్న నాగుర్ల వెంకన్న



నయీంనగర్ : ప్రచారం చేస్తున్న కుడా చైర్మన్ సుందర్‌రాజ్




కాజీపేట : రైల్వే డీజిల్ లోకోషెడ్ వద్ద ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ శ్రేణులు